# ఆల్ ఇండియా యూనివర్సిటీ తైక్వాండో పోటీలకు ఎంపికైన తెలుగు తరుణ్



**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19(నమస్తే ఉదయం):** ఆల్ ఇండియా యూనివర్సిటీ తైక్వాండో పోటీలకు గద్వాల్ జిల్లాకు చెందిన తెలుగు తరుణ్ ఎంపికయ్యారు. శనివారం పాలమూరు యూనివర్సిటీలో జరిగిన ఆల్ ఇండియా తైక్వాండో యూనివర్సిటీ సెలక్షన్స్‌లో గద్వాలకు చెందిన తెలుగు తరుణ్ ఈ పోటీలకు ఎంపికయ్యారు. గత 5 సంవత్సరాల నుండి గద్వాల కు చెందిన తెలుగు తరుణ్ తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాస్టర్ శ్రీహరి వద్ద తైక్వాండో శిక్షణ పొందుతున్నారు. మహబూబ్నగర్ ఎంవీఎస్ డిగ్రీ కాలేజీలు అడ్మిషన్ పొంది అక్కడి నుండి యూనివర్సిటీ సెలక్షన్స్ లో పాల్గొనున్నారు. ఆల్ ఇండియా యూనివర్సిటీ తైక్వాండో పోటీలకు ఎంపికైన తరుణ్ ను మాస్టర్ శ్రీహరితో పాటు జోగులాంబ గద్వాల జిల్లా తైక్వాండో అసోసియేషన్, జిల్లా వాసులు అభినందించారు.


# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 88 | పేజీలు: 4 | వెల: 4/- | ఆదివారం ● 20, అక్టోబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి




## రేవంత్ సర్కార్‌కు బండి అండ



- ప్రభుత్వాన్ని కాపాడేందుకు తంటాలు
- ట్విట్టర్ వేదికగా కేటీఆర్ విమర్శలు
- మద్యం ధరలపై ధ్యాస తప్ప రేవంత్‌కు మరోటి లేదని ఎద్దేవా

**హైదరాబాద్,అక్టోబర్19(నమస్తే ఉదయం):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశిస్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీని కాపాడేందుకు బండి సంజయ్ తాపత్రయ పడుతున్నారంటూ ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక బీజేపీ అనుబంధ ప్రభుత్వమా? అంటూ కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. ముఖ్యమంత్రి సీటు నుంచి రేవంత్ మిగతా.. 2లో

గ్రూప్-1 అభ్యర్థులను చర్చలకు పిలవరా? 2లో.. కెటిఆర్



# మూసీ పేరుతో.. ప్రజాధనం లూటీయత్నం

## మురికినీటి శుద్ధి యంత్రాలను ఉపయోగించడం మేలు

## ఇప్పటికే ఏర్పాటు చేసిన వాటిని ఉపయోగించాలి

## నాగోలు శుద్ధి కేంద్రాన్ని సందర్శించిన కేటీఆర్

**హైదరాబాద్,అక్టోబర్19(నమస్తే ఉదయం):** మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రూ.26 వేల కోట్లతో మొత్తం మూసీ పునరుజ్జీవం అవుతుందని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్‌కు మూటలు మోయడానికి రేవంత్ రెడ్డి దొరికాడని చెప్పారు. హైడ్రా పేరుతో బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. మూసీ బఫర్ జోన్‌లో ఉన్నవాళ్లను కబ్జాదారులని రేవంత్ ముద్ర వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నాగోల్‌లోని ఎస్టీపీని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. నాగోల్‌లో దేశంలోనే అతిపెద్ద మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించామని చెప్పారు. ఇక్కడ శుద్ధి చేసిన నీళ్లు నల్లగొండ జిల్లాకు పోతాయన్నారు. రేవంత్ రెడ్డి కొత్తగా చేసేదేం లేదన్నారు. ఈ ఎస్టీపీలను సక్రమంగా నడుపుకుంటే చాలన్నారు. మూసీ నది హైదరాబాద్ ఒక వరమని, దానిని మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలేనని చెప్పారు. హైదరాబాద్‌లో రోజూ 20 కోట్ల లీటర్ల మురికినీరు ఉత్పత్తి అవుతున్నదని తెలిపారు. దక్షిణాసియాలోనే వంద శాతం మురుగు శుద్ధి చేసే నగరం లేదని వెల్లడించారు. మురుగునీటిని వంద శాతం శుద్ధి చేస్తున్నది ఒక్క హైదరాబాద్‌లోనేనని చెప్పారు. కేసీఆర్ హయాంలోనే ఈ ఘనతను సాధించామన్నారు. రూ.3,800 కోట్ల ఖర్చుతో ఎస్టీపీల నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. నగరంలోని 54 నాలాల నుంచి మూసీలోకి మురికి నీరు వస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన ఎస్టీపీలను రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో 57.7 కిలో మీటర్లు మూసీ ప్రవహిస్తుందన్నారు. మూసీపై 15 చోట్ల బ్రిడ్జిలను నిర్మించాలని ప్రణాళికలు రూపొందించామని వెల్లడించారు. చారిత్రక, వారసత్వ సంపదను కాపాడుతూ ఆధునికంగా నిర్మించాలని నిర్ణయించామన్నారు. బ్రిడ్జిల నిర్మాణానికి రూ.545 కోట్లు మంజూరు చేశామన్నారు. రోడ్ కం బ్రిడ్జ్ కం చెక్ డ్యాం నిర్మించాలనుకున్నామని చెప్పారు. మూసీపై రూ.10 వేల కోట్లతో భారీ స్కై ఓవర్ నిర్మించాలనుకున్నామని తెలిపారు.ఎంత శుద్ధి చేసినా మూసీ నీళ్లు తాగేవి కాదని చెప్పారు. అందువల్ల కొండపోచమ్మ సాగర్ నుంచి మూసీకి నీళ్లు తేవాలని నిర్ణయించామన్నారు. గోదావరి నుంచి నీళ్లు తెచ్చేందుకు రూ.1100 కోట్లతో ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఆ ప్రాజెక్టుకు గతేడాది మే 18న శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు రేవంత్ రెడ్డి ఎలాన్ వేశారని చెప్పారు. రూ.26 వేల కోట్లతో మొత్తం మూసీ పునరుజ్జీవం అవుతుందని, కానీ రేవంత్ రెడ్డి మిగతా.. 2లో



కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీతో మాట్లాడుతున్న పూర్వ విద్యార్థి సంఘం నాయకురాలు డాక్టర్ సల్లా సౌజన్య



మహిళా ప్రతినిధులతో సమావేశమైన కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ

## రాజకీయాలలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలి

**రాజేంద్రనగర్, అక్టోబరు19(నమస్తే ఉదయం):** రాజకీయాలలో మహిళల ప్రాతినిధ్యం అన్న అంశంపై శుక్రవారం ఢిల్లీలోని జవహర్ భవన్ లో నిర్వహించిన సదస్సులో వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పూర్వ విద్యార్థి నాయకురాలుగా ఉన్న డాక్టర్ సల్లా సౌజన్య హాజరయ్యారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ హాజరై మహిళలను ఉద్దేశించే ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ సల్లా సౌజన్య మాట్లాడుతూ, తెలంగాణలోని మహిళలకు అందులో బీసీ మహిళలకు వివిధ రాజకీయ పార్టీలు అతి తక్కువ ప్రాతినిధ్యం, ప్రాధాన్యత కల్పిస్తున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

ప్రస్తుతం తెలంగాణలో ఒకే ఒక్క బీసీ మహిళ ఎమ్మెల్యే తెలంగాణ శాసనసభలో ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు గుర్తు చేశారు. వచ్చే 33 శాతం రిజర్వేషన్లు బీసీ మహిళలకు ఎక్కువ శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరినట్లు సౌజన్య తెలిపారు.

## త్యాగాల చరిత్ర గాంధీ కుటుంబాలది



- దోపిడీ చేసిన చరిత్ర కెసిఆర్ కుటుంబానిది
- హైడ్రా ఆక్రమణ దారుల్లో అంకుశంలా పనిచేస్తోంది
- రాజీవ్ సద్భావనా యాత్రలో సీఎం రేవంత్ నిప్పులు



**హైదరాబాద్,అక్టోబర్ 19(నమస్తే ఉదయం):** తెలంగాణను దోపిడీ చేసిన చరిత్రి కేసీఆర్ కుటుంబానిది కాగా, దేశం కోసం తమ ప్రాణాలు సైతం అర్పించిన ఘనత గాంధీ కుటుంబానిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ తమ ప్రాణాలు సైతం అర్పించారని.. అదే విధంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి పదవిని సైతం త్యాగం చేశారని రేవంత్ పేర్కొన్నారు. చార్మినార్ వద్ద ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ మిగతా.. 2లో



వైస్ చాన్సలర్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ అల్దాస్ జానయ్య



వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ గా నియమితులైన డాక్టర్ అల్దాస్ జానయ్య కు అభినందనలు చెబుతున్న వ్యవసాయ శాఖ కార్యదర్శి, ఇంచార్జి వైస్ చాన్సలర్ ఎం. రఘునందన్ రావు

### అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా

## బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అల్దాస్ జానయ్య

**రాజేంద్రనగర్, అక్టోబరు19(నమస్తే ఉదయం):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నూతన ఉప కులపతిగా నియమితులైన ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య శనివారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలోని ఉప కులపతి ఛాంబర్‌లో ఈ కార్యక్రమం జరిగింది.

ఇన్ ఛార్జి ఉపకులపతి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి, వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ ఎం.రఘునందనరావు నుంచి అల్దాస్ జానయ్య బాధ్యతలు స్వీకరించారు. అనంతరం విశ్వవిద్యాలయ అధికారులతో సమావేశ మయ్యారు. ఇన్నాళ్ళూ ఇన్ ఛార్జి ఉప కులపతి గా విశ్వవిద్యాలయ పనితీరు మెరుగుపర్చటానికి సాధ్యమైనంత క్రిషి చేసానని రఘునందనరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయ రంగం అత్యంత ప్రాధాన్యత రంగం అని ఆయన వివరించారు. రైతాంగం, వ్యవసాయ రంగ సంక్షేమానికి అనేక చర్యలు తీసుకుంటున్నదని, విశ్వవిద్యాలయం ప్రభుత్వ లక్ష్యాలకి అనుగుణం గా పనిచేయాలన్నారు. అధునాతన టెక్నాలజీలని, డిజిటల్ విధానాలని అందిపుచ్చుకోవాలని రఘునందనరావు సూచించారు. జాతీయ,అంతర్జాతీయ సంస్థల్లోనూ, వ్యవసాయ విశ్వవిద్యాలయం లోనూ ఇప్పటికీ 15 హొదాల్లో బాధ్యతలు నిర్వర్తించానని ఉపకులపతి జానయ్య తెలిపారు. తాను ప్రతి హొదాను అధికారం లా కాకుండా బాధ్యత గా భావిస్తానని వివరించారు. సమష్టి క్రిషి తో విశ్వవిద్యాలయాన్ని అగ్ర స్థానానికి తీసుకెళదామని జానయ్య పిలుపునిచ్చారు. బోధన, బోధనేతర సిబ్బంది ఉపకులపతి జానయ్య ని కలిసి పుష్ప గుచ్చాలు అందించి అభినందించారు.

### కెటిఆర్, హరీష్‌లు బుద్ధి వుంటే

## మాట్లాడుతున్నారా?


- లక్షల కోట్లు దోపిడీ చేసి రోడ్ల మీద పడుతారా
- అనేక పథకాల పేరుతో దోచుకుని నీతులు చెబుతారా
- మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





**హైదరాబాద్,అక్టోబర్ 19(నమస్తే ఉదయం):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... కాళేశ్వరం, మిషన్ కాకతీయ, భగీరథ ఇంకా ఏవో పేర్లు చెప్పి 7 లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. 'మాకు పదేళ్ల కింద 25 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే సమస్య పరిష్కారం అయ్యేది? వాడు తలకాయ ఉండి మాట్లాడుతున్నారా. వంద అబద్దాలు చెప్పి అధికారం లోకి వచ్చారు. అరె పిచ్చి కేటీఆర్.. చేసేదే చెప్పాము. మీలాగా అమలు కానీ హామీలు ఇవ్వలేదు. ఎంత కష్టం అయినా నెల మొదటి రోజే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం. కేటీఆర్, మిగతా.. 2లో

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ



### కేబినేట్ తీర్మానాన్ని ఆమోదించిన లెఫ్ట్‌నెంట్ గవర్నర్

**శ్రీనగర్,అక్టోబర్ 19(నమస్తే ఉదయం):** జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మంత్రివర్గం చేసిన తీర్మానాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదించారు. ఈ అంశాన్ని ప్రధానితో పాటు కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు క్యాబినెట్ సమావేశంలో ఓ అంగీకారానికి వచ్చారు. రాష్ట్ర హోదా పునరుద్ధరణకు సంబంధించిన విషయాలపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులతో మిగతా.. 2లో

### గ్రూప్ -1 మెయిన్స్ కోసం

## పటిష్ఠ బందోబస్తు



### హైకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాట్లు: డిజిపి

**హైదరాబాద్,అక్టోబర్ 19(నమస్తే ఉదయం):** గ్రూప్ -1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలంగాణ డీజీపీ జితేందర్ వెల్లడించారు. పరీక్షకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే మిగతా.. 2లో

# మూసీ పేరుతో ప్రజాధనం లూటీయత్నం

(మొదటి పేజీ తరువాయి)

మాత్రం లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్నారని విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్‌కు మూటలు మోయడానికి రేవంత్ రెడ్డి దొరికాడని చెప్పారు. హైడ్రా పేరుతో బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మూసీ బఫర్ జోన్‌లో ఉన్నవాళ్లను కబ్జాదారులని రేవంత్ ముద్ర వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తనను మూసీ వద్ద 3 నెలలు ఉండాలని అంటున్నడు.. 60-70 ఏండ్ల నుంచి ప్రజలు ఇక్కడే ఉంటున్నారని తెలుసుకోవాలన్నారు. మూసీ పక్కన తాను మూడు నెలలు కాదు మూడేండ్లు ఉంటానని స్పష్టం చేశారు. మూసీ తనకు చిన్నప్పటి నుంచి తెలుసని, కొత్తగా రేవంత్ చెప్పాల్సింది లేదన్నారు. సోకుల కోసం పేదలను రోడ్డున పడేయొద్దని ముఖ్యమంత్రికి సూచించారు. రేవంత్ తన కుర్చీ కాపాడుకోవడానికి కావాలంటే చందాలిస్తామన్నారు. 2400 కిలోమీటర్ల పొడవైన నమామి గంగే ప్రాజెక్టు కోసం ప్రధాని మోదీ రూ.40 వేల కోట్లు ఖర్చు చేశారని, మూసీ కోసం రేవంత్ కిలోమీటర్‌కు రూ.2700 కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. మూసీకి రెండువైపుల రిటెయినింగ్ వాల్ కట్టాలని సూచించారు. మూసీ మీద ఎక్స్‌ప్రెస్ వే నిర్మించాలని చెప్పారు. అంతకంటే కొత్తగా రేవంత్ రెడ్డి చేయాల్సిందేమీ లేదన్నారు. మూసీ బాధితులకు తామంతా అండగా నిలబడతామని చెప్పారు. మూసీ ప్రాజెక్టుకు డీపీఆర్ లేకుండానే ఇండెందుకు కూలగొడుతున్నా రని ప్రశ్నించారు. ఇండ్లు ఖాళీ చేయాలని అధికారులు అడిగితే నిలదీయాలని ప్రజలకు సూచించారు. మూసీ పేరుతో జరుగుతున్న లూటీకి చరమగీతం పాడాలన్నారు. నాలా అభివృద్ధి పనుల వల్ల గతంలో మునిగిన కాలనీలు ఇప్పుడు సురక్షితంగా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి గ్రాఫిక్స్ మాయాజాలానికి మోడిగా ఆగం కావొద్దన్నారు. మూసీ లోని మురికి నీరు ఎస్టీపీలో ఎలా శుభ్రం అవుతుందో కేటీఆర్ చూపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీవరేజ్ ఎలాంట్ల ఏర్పాటును కేటీఆర్ చేపట్టా రని ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. రూ.3800 కోట్లతో 31 ఎస్టీపీల నిర్మాణాన్ని చేపట్టామని వెల్లడించారు. స్వచ్ఛమైన నీరు మూసీలోకి వదలాలని ఈ ఎస్టీపీలను నిర్మిస్తున్నామని తెలిపారు. మూసీపై 15 బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని భావించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మూసీ ప్రాజెక్టుపై డీపీఆర్ లేదని, ఎస్టిమేషన్ లేదని విమర్శించారు. ప్రజలకు ఇబ్బంది పెట్టే చర్యలకు పాల్పడితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. మూసీ పరివాహక ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు.

## రేవంత్ సర్కార్‌కు బండి అండ

(మొదటి పేజీ తరువాయి)

రెడ్డిని దించేందుకు కాంగ్రెస్ మంత్రులే కుట్రలు చేస్తున్నారని బండి సంజయ్ అన్నారు. వారు సరైన సమయం కోసం ఎదురు చూస్తున్నారని.. మూసీ, హైడ్రా, గ్రూప్- 1 విషయంలో సీఎం రేవంత్ తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే నష్టపోతారని హెచ్చరించారు. హైడ్రా, గ్రూప్-1 పరీక్షల ఆందోళలను మంత్రులు తమకు అనుకూలంగా మలచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ ఘాటుగా స్పందించారు. రేవంత్ రెడ్డిని కాపాడేందుకు బండి సంజయ్ తపిస్తున్నారని, తెలంగాణలో ఉన్నది బీజేపీ అనుబంధ ప్రభుత్వంలా కనిపిస్తోందంటూ కేటీఆర్ చురకలు అంటిస్తూ ట్వీట్ చేశారు. ఇకపోతే తెలంగాణ ప్రభుత్వానికి మద్యంపై ఉన్న ధ్యాస రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకు లేదని బీఆర్ఎస్ నేత కేటీఆర్ మరో ట్వీట్ చేశారు. మందుపై ఉన్న ధ్యాస మంచి బోధన, మందుబిళ్లలు, మూసీ బాధితులు, మంచినీళ్లపై లేదన్నారు. అలాగే పింఛన్ల పెంపుపై సీఎంకు శ్రద్ధ లేదన్నారు. ప్రభుత్వానికి మద్యంపై ఉన్న ధ్యాస రైతు భరోసా పెంపుపై లేదని ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వంపై అడ్డగోలు ఆరోపణలు చేశారని, అధికారంలోకి వచ్చిన తర్వాత అడ్డగోలుగా ధరలు పెంచేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు పెంచుకో - దంచుకో - పంచుకో అన్న చందంగా ఉందని విమర్శించారు. నేడు మద్యం ధరల పెంచారని, రేపు ఏం పెంచుతారో, ఎంతెంత వసూలు చేస్తారో చూడాలంటూ ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శించారు.

## కెటిఆర్, హరీష్‌లు బుద్ధి వుంటే మాట్లాడుతున్నారా?

(మొదటి పేజీ తరువాయి)

హరీష్‌కు ఏం పుట్టింది మీకు రాజకీయాలు వస్తాయా.. అసెంబ్లీ, పార్లమెంట్ లో ఓడిపోయిన బీఆర్ఎస్ వాళ్ళు వేరే దేశానికి వెళ్లి బ్రతుకుతారు అనుకున్నా.. కానీ సిగ్గు లేకుండా రోడ్ల మీద తిరుగుతున్నారు‘ అంటూ ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. నల్గొండలో అనారోగ్యం బారిన పడిన వారు చాలా మంది ఉన్నారని.. ఎన్నో వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎస్‌టీపీలతో సమస్య పరిష్కారం కాదని.. స్వచ్ఛమైన నీరు ఇవ్వాలని మంత్రి తెలిపారు. ఫ్లోరైడ్ కు శాశ్వత పరిష్కారం ఎస్ఎల్‌బీసీ అని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ, మూసీ శుద్ధీకరణ విషయంలో ముఖ్యమంత్రిని అభినందుస్తున్నట్లు తెలిపారు. ఒక వైపు ఎలోరైడ్, మరోవైపు కోటిన్నర మంది వాడిన నీరు నల్గొండలో పారుతోందన్నారు. గత ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీలో 5 వేల కోట్లు దోచుకుతిన్నారని మండిపడ్డారు. కేసీఆర్ కొడుకు అంటే గుర్తు పడతారు కానీ.. కేటీఆర్ అంటే ఎవరూ గుర్తు పట్టరంటూ వ్యాఖ్యలు చేశారు. అధికారం కోల్పోయినా అహం తగ్గలేదన్నారు. ప్రపంచంలో అన్ని దేశాలు తిరిగి వేల కోట్లు సంపాదించి ఎక్కడ పెట్టుకోవాలో తెలియని డబ్బులు సంపాదించారంటూ మండిపడ్డారు. కేటీఆర్.. నల్గొండ మంత్రులు రెచ్చగొడితే రెచ్చి పోరని, స్వతహాగా పౌరుషం ఉన్న వ్యక్తులమని స్పష్టం చేశారు. అసలు కేటీఆర్, హరీష్‌రావులు నాయకులే కాదని అన్నారు. అన్నింటిలో భాగస్వామ్యాలు ఉన్నాయని.. నారాయణ సంస్థల్లో హరీష్‌కు వాటా ఉందని తెలిపారు. కిషన్ రెడ్డికి ఏమీ తెలియదని.. ఆయన గురించి మాట్లాడం వేస్ట్ అంటూ కామెంట్స్ చేశారు. ఆయన రాజకీయ నాయకుడు కాదన్నారు. కేటీఆర్, హరీష్ దొంగలని... అందుకే వాళ్ళ విషయాలు అందరికీ తెలియాలని మాట్లాడుతున్నానన్నారు. అమెరికా వెళ్లి ప్రభాకర్ రావును కలిసి కాళ్ళు పట్టుకుని మరీ ఇండియాకు రావొద్దని బ్రతిమిలాడినట్లు తెలిపారు. కేటీఆర్, హరీష్ రావులకు నల్గొండ వాళ్లంటే ఎందుకు అంత కోపమని ప్రశ్నించారు. ‘విషం పెట్టి చంపండి, లేదంటే మేమే చచ్చి పోతాం‘ అంటూ వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్, హరీష్ మూసీ ప్రజలను రెచ్చ గొడుతున్నారుని.. వాళ్ళ ఇంటి వద్ద ఎక్కడపడితే అక్కడ శాంతియుత పద్ధతిలో నిరసన చెబుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు.

## బంజారాహిల్స్‌లో పబ్‌పై టాస్క్‌ఫోర్స్ దాడులు

### 42 మంది మహిళలతో సహా 140 మంది అరెస్ట్

హైదరాబాద్,అక్టోబర్ 19(నమస్తే ఉదయం): బంజారాహిల్స్‌లో ఓ పబ్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు నిర్వహించారు. టాస్ పబ్‌పై ఆకస్మిక దాడులు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా యువతులతో నిర్వాహకులు నృత్యాలు చేయిస్తున్నట్లు గుర్తించారు.టాస్ పబ్‌పై వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. 42 మంది మహిళలతో సహా 140 మందిని అరెస్ట్ చేశారు. అశ్లీల నృత్య ప్రదర్శనలతోపాటు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడు తున్నట్లు సమాచారం అందడంతో ఈ దాడులు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. పబ్ నిర్వాహకులు, క్యాషియర్, డీజే ఆపరేటర్‌లను అదుపులోకి తీసుకున్న పోలీసులు తదుపరి విచారణ కోసం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మగ కస్టమర్లను ప్రలోభపెట్టి లాభాలు ఆర్జిం చేందుకు.. వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళలను పబ్ నిర్వాహకులు రప్పించి నట్లు పోలీసులు తెలిపారు.

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ

(మొదటి పేజీ తరువాయి)

సమావేశమయ్యేందుకు ముఖ్యమంత్రి త్వరలో దిల్లీ వెళ్లనున్నట్లుగా అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. మొదటి శాసనసభా సమా వేశం నవంబర్ 4న జరగనున్నట్లుగా క్యాబినెట్ పేర్కొంది. కొత్తగా ఎన్నికైన అసెంబ్లీ సభ్యులతో ప్రమాణం చేయించేందుకు ముబారిక్ గుల్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమించాలని సిఫార్సు చేసింది. శాశ్వత స్పీకర్ ఎన్నికయ్యే వరకూ గుల్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్రపాలిత ప్రాంతంగా మారిన జమ్మూకశ్మీర్ తొలి ముఖ్యమంత్రిగా నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సీ) నాయకుడు ఒమర్ అబ్దుల్లా(54) ప్రమాణం చేశారు.

అయితే జమ్మూకశ్మీర్ పూర్తిస్థాయి రాష్ట్రంగా ఉన్నప్పుడు 2009 నుంచి 2014 వరకు ఆయన ముఖ్య మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2019లో అధికరణం 370తో పాటు.. జమ్మూకశ్మీర్ రాష్ట్రహోదాను కేంద్రం రద్దు చేసిన సంగతి తెలిసిందే. జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత తొలిసారి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్‌సీ-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. 90 స్థానాల శాసనసభలో ఎన్‌సీ 42 సీట్లలో, కాంగ్రెస్ 6 స్థానాల్లో నెగ్గింది. అబ్దుల్లా కుటుంబం నుంచి సీఎంగా పగ్గాలు చేపట్టిన మూడో వ్యక్తి ఒమర్ అబ్దుల్లా. తాత షేక్ అబ్దుల్లా, తండ్రి ఫరూక్ అబ్దుల్లా కూడా గతంలో సీఎంగా విధులు నిర్వహించారు. ఇటీవల జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) విజయం సాధించిన అనంతరం ఒమర్ అమర్ అబ్దుల్లా మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలనే డిమాండే తొలి క్యాబినెట్ తీర్మానమని పేర్కొన్నారు.

## గ్రూప్-1 అభ్యర్థులను చర్చలకు పిలవరా?

- బండి సంజయ్‌కు గ్రూప్-1 పరీక్షల గురించేం తెలుసు
- రేవంత్ రెడ్డి కావాలనే డ్రామాలు ఆడుతున్నారు
- రైతుభరోసా ఇవ్వనందుకు నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వెల్లడి

హైదరాబాద్,అక్టోబర్ 19(నమస్తే ఉదయం): గ్రూప్ -1 అభ్యర్థులను రేవంత్ ప్రభుత్వం కనీసం చర్చలకు కూడా పిలవకపోవడం దుర్మార్గమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. గ్రూప్-1 అభ్యర్థులను రేవంత్ ప్రభుత్వం హీనంగా చూస్తోందని అన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.... గ్రూప్-1 అభ్యర్థులు ఈ రాష్ట్ర భవిష్యత్తు నిర్మాతలు అని చెప్పారు.కనీసం సుప్రీంకోర్టు ఏదో ఒక నిర్ణయం తీసుకునే వరకైనా ప్రభుత్వం వేచి చూడాలని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్, సీఎం రేవంత్ రెడ్డి కావాలనే డ్రామా ఆడుతున్నారని విమర్శించారు.. బండి సంజయ్‌ని పోలీస్ సెక్యూరిటీ ఇచ్చి మరి రేవంత్ ర్యాలీ చేయిస్తాడని అన్నారు. బీఆర్ఎస్ నాయకులను మాత్రమే రేవంత్ ప్రభుత్వం అరెస్ట్ చేస్తుందని మండిపడ్డారు. బండి సంజయ్‌ను చర్చలకు పిలిస్తే ఏం జరుగుతుందని కేటీఆర్ అడిగారు. బండి సంజయ్ ఏం చదువుకున్నాడు? ఆయనకు పరీక్షల గురించి ఏం తెలుస్తుందని ఎద్దేవా చేశారు. పరీక్ష పత్రాలు లీక్ చేయమంటే చేస్తాడు... అభ్యర్థుల తరపున ఆయనేం చర్చిస్తారని నిలదీశారు. రెండు పంటలకు కాదు మూడు పంటలకు రైతు భరోసా ఇస్తానని రేవంత్ రెడ్డి అనలేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు ఒక్క పంట కూడా రైతు భరోసా ఇవ్వకుండా చేతులె త్తేశారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కేసీఆర్ ఈ విషయం గురించి ముందే చెప్పారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నంతవరకే రైతు బంధు అని చెప్పారని అలాగే జరుగుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి రైతు భరోసా ఎందుకు వేయడం లేదని నిలదీశారు. ఆదివారం తెలంగాణ వ్యాప్తంగా రైతు భరోసా ఇవ్వనందుకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు.

రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ ధర్నాలో పాల్గొనాలని కేటీఆర్ పిలుపు నిచ్చారు.





# మరోమారు రోడ్డెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

- ఆందోళనకు బండి సంజయ్ తదితరుల మద్దతు
- చలో సెక్రేటరియట్‌ను అడ్డుకున్న పోలీసులు
- బండి సంజయ్ అరెస్ట్.. బిజెపి ఆఫీస్‌కు తరలింపు

హైదరాబాద్,అక్టోబర్ 19(నమస్తే ఉదయం): గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనతో అశోక్‌నగర్‌లో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. జీవో నెంబర్ 29ని రద్దు చేసి జీవో నెం 55ను అమలు చేయాలంటూ నిరుద్యోగులు శనివారం ఆందోళనలకు పిలుపునిచ్చారు. వీరి నిరసనకు కేంద్రమంత్రి బండి సంజయ్ మద్దతు తెలిపారు. బండి సంజయ్‌తో పాటు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున అశోక్‌నగర్ చేరుకుని ఆందోళన చేస్తున్న అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ నిరసనకు దిగారు. ఈ క్రమంలో ఛలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆందోళన కాస్త తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఎట్టిపరిస్థితుల్లోనూ సెక్రటేరియట్‌కు వెళ్లి తీరతామని బండి సంజయ్ స్పష్టం చేశారు. దీంతో పెద్ద ఎత్తున పోలీసులు అక్కడకు చేరుకుని కేంద్రమంత్రిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. చివరకు బండి సంజయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో విద్యార్థులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట చోటు చేసుకుంది. అశోక్‌నగర్ నుంచి ఛలో సెక్రటేరియట్‌కు బయలుదేరిన బండి సంజయ్‌ను తెలుగు తల్లి ఫ్లై ఓవర్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. అక్కడి నుంచి బీజేపీ కార్యాలయానికి తరలించారు. ఈ ఘటనపై బండి సంజయ్ మండిపడ్డారు.

మరోవైపు ఆందోళన చేస్తున్న గ్రూప్ వన్ అభ్యర్థులను డీజీపీ జితేందర్ హెచ్చరించారు.

గ్రూప్ 1 పరీక్షల కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్ల మీదికి వచ్చి సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకోమని స్పష్టం చేశారు. శాంతిభద్రతలను రక్షించాలనే శుక్రవారం ఆందోళనను అరికట్టామని అన్నారు. సమస్య పరిష్కారానికి సుప్రీం కోర్టు కు వెళ్ళాలి కానీ రోడ్ల మీద ఆందోళన చేస్తే ఊరుకోమంటూ డీజీపీ జితేందర్ వార్నింగ్ ఇచ్చారు. కాగా.. గ్రూప్ వన్ మెయిన్స్‌కు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈనెల 21 నుంచి 27 వరకు గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు జరుగనున్నాయి.



ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. మరోవైపు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష తుది కీలో తప్పులు ఉన్నాయని, అందువల్ల ఆ పరీక్షను రద్దు చేసి మెయిన్స్ పరీక్ష నిర్వహించకుండా అడ్డుకోవాలని కోరుతూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీలు దాఖలైన విషయం తెలిసిందే. ÷నైల్ కీలో తప్పులు ఉండటంతోపాటు వివిధ కారణాలతో ప్రాథమిక పరీక్షను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను సింగిల్ జడ్జి ధర్మాసనం కొట్టేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ దాఖలైన అప్పీల్ పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టివేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ సమర్థించింది. చివరి నిమిషంలో పరీక్ష రద్దు సాధ్యం కాదని హైకోర్టు స్పష్టం చేసింది. పరీక్షలు వాయిదా వేయాలని ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు ధర్మాసనం తేల్చిచెప్పింది. దీంతో గ్రూప్ 1 పరీక్షలకు అడ్డంకులు తొలిపోయిన్లైంది.

## జాతీయ మహిళా కమిషన్ పునర్వ్యవస్థీకరణ

- కొత్త చైర్‌పర్సన్‌గా విజయ కిషోర్ రహాట్కార్
- ఎన్‌సీడబ్ల్యూ సభ్యురాలిగా డాక్టర్ అర్చన మజుందార్
- మూడేళ్లపాటు పదవిలో కొనసాగేలా ఉత్తర్వులు



న్యూఢిల్లీ,అక్టోబర్ 19(నమస్తే ఉదయం): జాతీయ మహిళా కమిషన్ కొత్త చైర్‌పర్సన్‌గా విజయ కిషోర్ రహాట్కార్ ను కేంద్ర ప్రభుత్వం శనివారంనాడు నియమించింది. నేషనల్ కమిషన్ ఫర్ ఉమన్ యాక్ట్- 1990లోని సెక్షన్ 3 కింద ఈ నియామకం జరిపినట్టు ఒక నోటిఫికేషన్‌లో కేంద్రం తెలిపింది. ఎన్‌సీడబ్ల్యూ చైర్‌పర్సన్‌గా మూడేళ్లు పాటు ఆమె ఈ పదవిలో ఉంటారు. రహాట్కార్‌తో పాటు ఎన్‌సీ డబ్ల్యూ సభ్యురాలిగా డాక్టర్ అర్చన మజుందార్‌ను కూడా కేంద్రం నియమించింది. మజుందార్ నియామకం కూడా మూడేళ్ల పాటు కొనసాగు తుంది. ఎన్‌సీడబ్ల్యూ 9వ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరిస్తు?న్న విజయా రహాట్కర్ దీనికి ముందు మహారాష్ట్ర స్టేట్ కమిషన్ ఫర్ ఉమన్ చైర్‌పర్సన్‌గా 2016-2021 వరకూ సేవలందించారు. పోక్సో, యాంటీ ట్రిపుల్ తలాక్ చర్యలు, యాంటీ ఉమన్ ట్రాఫికింగ్ యూనిట్ల వంటి అంశాలపై చట్టపరమైన సంస్కరణలపై కీలకంగా దృష్టి సారించారు. డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను ప్రమోట్ చేశారు. వీటికి తోడు నాయకత్వ ప్రతిభను కూడా ఆయన చాటుకున్నారు. నేషనల్ యూత్ ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షురాలిగా, మహిళ విభాగం అధ్యక్షురాలిగా ఏడళ్లు పనిచేశారు. ప్రస్తుతం నేషనల్ సెక్రటరీగా ఉన్నారు. 2007 నుంచి 2010 వరకూ ఛత్రపతి సంభాజీనగర్ మేయర్‌గా సేవలందించారు. హెల్త్‌కేర్, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన ప్రాజెక్టు విషయంలో కీలకంగా వ్యవహరించారు. ఇంటర్నేషనల్ కల్చరల్ సెంటర్‌గా సిటీని అభివృద్ధి చేసేందుకు, టూరిజం పోత్సాహానికి కృషి చేశారు. ప్రస్తుతం ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్-గవర్నమెంట్ అడ్వయిజరీ డైరెక్టర్‌గా కూడా ఉన్నారు. మహిళా సాధికారతకు చేసిన కృషికి పలు అవార్డులు అందుకున్నారు. నేషనల్ లా అవార్డు, సావిత్రభాయి పులే అవార్డులు ఆమెను వరించాయి. మహిళా లీగల్ అంశాలపై ’విధిలిఖిత్’ అనే పుస్తకంతో సహా పలు పలు పుస్తకాలను రచించారు. పుణె యూనివర్శిటీలో ఫిజిక్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ, హిస్టరీలో మాస్టర్ డిగ్రీ పొందారు.

## కేటీఆర్.. అరవకు

- కాంగ్రెస్, మీరు ఇద్దరూ ఒక్కటే
- ఫోన్ ట్యాపింగ్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ నిజమా కాదా?
- గట్టిగా హెచ్చరించిన బండి సంజయ్

హైదరాబాద్,అక్టోబర్19(నమస్తే ఉదయం): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్ట్రాం కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి పదవి, సీఎం రేవంత్ రెడ్డిపై తాను చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్ ట్వీట్ చేయడంపై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కుర్చీని కాపాడేందుకు బండి సంజయ్ తాపత్రయ పడుతున్నారని, రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక బీజేపీ అనుబంధ ప్రభుత్వమా? అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. దీనికి కౌంటర్‌గా గత బీఆర్ఎస్ ప్రభుత్వం, కేటీఆర్‌పై కేంద్ర మంత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు.దఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ’ కేటీఆర్ అరవకు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నువ్వు, మీ నాన్న కేసీఆర్ దోషులు. ఎందుకు మిమల్ని సీఎం రేవంత్ రెడ్డి అరెస్టు చేయడం లేదు. తండ్రికొడుకులు ఇద్దరూ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంది నిజం కాదా?. రేవంత్ రెడ్డి.. నీకు దమ్ముంటే ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి అప్పగించాలి. మేము కూడా కేంద్రం తరుపున సీబీఐని రిక్వెస్ట్ చేస్తాం. అప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని బయటపడుతుంది. హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్ని కలకు కాంగ్రెస్ ఖర్చు చేసిన డబ్బు బీఆర్ఎస్ పార్టీ ఇచ్చినదే. కేటీఆర్ అహంకారమే ఆ పార్టీని ఈ దుస్థితికి తెచ్చింది. నీ అహంకారపూరిత మాటల వల్లే మీ పార్టీ గత ఎన్నికల్లో ఓడిపోయింది. ఇప్పుడు మళ్లీ అదే రకంగా మాట్లాడుతున్నావు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటి కానే కాదు. దోస్తులమైతే ఫోన్లలో మాట్లాడు కుంటాం. మీడియాకు స్టేట్మెంట్లు ఇవ్వం. అసలు దోస్తానాకేసీఆర్, కాంగ్రెస్‌కే ఉంది అంటూ వ్యాఖ్యా నించారు. హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డబ్బు సహాయం చేసింది కేసీఆరే. డబ్బు సంచులతో ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దలకు ఇచ్చింది వాస్తవం కాదా?. మీ రెండు పార్టీల మధ్య స్నేహ సంబంధాలు లేకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసు ఎందుకు ముందుకు సాగడం లేదు. ఈ కేసులో కేసీఆర్ ఆదేశాల మేరకే అధికారులు ట్యాపింగ్ చేసినట్లు క్లియర్‌గా రిపోర్టు ఉంది. ఈ రిపోర్టు ప్రకారం కనీసం ఆయనకు 41సీఆర్పీసీ నోటీసూ ఎందుకు ఇవ్వడం లేదు. దీన్ని బట్టి అర్థమవుతుంది బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని. మీ మధ్యలో స్నేహం లేకపోతే కేసును సీబీఐకి అప్పగించండి.

## గ్రూప్ -1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోబస్తు

(మొదటి పేజీ తరువాయి)

చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టు ఆదేశాల ప్రకారమే పరీక్షలకు జరుగుతాయని, నిరసన పేరుతో రోడ్లపైకి వచ్చి ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాలపై అభ్యంతరాలుంటే సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చని చెప్పారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయం ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సంయమనం పాటించాలని కోరారు. సికింద్రాబాద్ ఘటనపైనా ఆందోళనలు చేయడం సరికాదన్నారు. తెలంగాణలో అక్టోబరు 21 నుంచి 31 వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు నిర్వహించనున్నట్లు డీజీపీ వెల్లడించారు.

విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బందికి నివాళులర్పిస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది 214 మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారని, తెలంగాణకు చెందిన ఓ పోలీసు అధికారి కూడా అమరులయ్యారని తెలిపారు.

## త్యాగాల చరిత్ర గాంధీ కుటుంబాలది

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ మంత్రి గీతారెడ్డికి రాజీవ్ గాంధీ సద్భావనా అవార్డును సీఎం రేవంత్ రెడ్డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ సమగ్రత కోసం రాజీవ్ గాంధీ 34 ఏళ్ల క్రితం సద్భావన యాత్ర చేపట్టారు. ప్రతి ఏడాది అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ వస్తున్నాం. సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలు అందించిన మాజీ మంత్రి గీతా రెడ్డిని సద్భావన అవార్డుకు ఎంపిక చేసినందుకు సంతోషంగా ఉంది. రాజకీయాల్లో ఉంటే పదవుల కోసం పాకులాడే వారిని చూశా కానీ గత ఎన్నికల్లో ఏమీ ఆశించకపోగా, పోటీ చేయని గొప్ప వ్యక్తి గీతారెడ్డి’ అని పేర్కొన్నారు. గాంధీ కుటుంబం తీసుకున్న నిర్ణయాలతోనే దేశంలో పేదలకు మేలు జరిగింది. పేదలకు మేలు జరిగేది గాంధీకుటుంబంతో మాత్రమే. మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని అందరికీ తెలుసు. సోనియా, రాహుల్ గాంధీ ప్రధాని పదవులను త్యాగం చేశారు. గాంధీ కుటుంబానికి, దోపిడీ చరిత్ర ఉన్న వారికి ఏమైనా పోలిక ఉందా? అని ప్రశ్నించారు. ఆక్రమణలకు పాల్పడ్డ బడా బాబుల పట్ల భూతం హైడ్రా అని రేవంత్ రెడ్డి అన్నారు. నాళాలు, చెరువులను, ప్రభుత్వ భూములను, ఆక్రమించుకుని పెద్ద పెద్ద బిల్డింగులు, ఫాం హౌస్‌లు కట్టిన వారిపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. అక్రమాలకు పాల్పడిన మదపుటేనుగులను అణచడానికి హైడ్రా అంకుశంలా పనిచేస్తుంద న్నారు. అయితే కొందరు ఉద్దేశపూర్వకంగా హైడ్రాను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ బిజినెస్‌ను సైతం దెబ్బ తీయాలని కుట్ర జరగుతోందన్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకుని హైడ్రా వారిపై చర్యలు తీసుకుం టుంటే బిల్లా రంగాలు వచ్చి బుల్డోజర్లకు అడ్డు పడతామం టున్నారు. మూసీ వద్దకు కాదు, జన్వాడ ఫామ్ హౌస్‌కు పోదాం. గుల్బాపూర్ నాలాను ఆక్రమించుకుని కేటీఆర్ ఫామ్ హౌస్ కట్టలేదా? అని రేవంత్ ప్రశ్నించారు. ఫామ్ హౌస్ కు బుల్డోజర్ వస్తుందనే బీఆర్ఎస్ నేతలు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. హరీశ్.. నీలాంటి వాళ్లు కాదు.. ఫామ్ హౌస్ లో పడుకున్న వాళ్లను రమ్మను, నేను కూడా వస్తా.. నీది ఒక స్థాయేనా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మూసీ పునరుజ్జీవనం వేరు, హైడ్రా వేరు. మూసీలో ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదు. ట్రాఫిక్ సమస్య, నాళాల పునరుద్ధరణకు అడ్డుకట్ట వేయడానికే హైడ్రా పనిచేస్తోంది. మీరు చెప్పినట్టు అక్కడికి ఇక్కడికి కాదు, ఫామ్ హౌస్ కు రమ్మని సవాల్ చేశారా? అని ప్రశ్నించారు. వాళ్ల ఫామ్ హౌస్‌ల వద్దకు ఎప్పుడు రావాలో అది కూడా హరీష్ రావు చెప్పాలన్నారు. హరీశ్ రావు, కేటీఆర్ ఫామ్ హౌస్ లకు సంబంధించి అఖిలపక్షం పిలిచి, నిజ నిర్ధారణ కమిటీతో నిజాలు ఏంటో తేల్చేద్దామని పిలుపునిచ్చారు.



డాక్టర్ అల్దాస్ జానయ్యను సన్మానిస్తున్న వర్సిటీ బోధనేతర సిబ్బంది



డాక్టర్ అల్దాస్ జానయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న వెటర్నరీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కాటం శ్రీధర్



డాక్టర్ అల్దాస్ జానయ్యను కలసి అభినందనలు తెలుపుతున్న కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ కు చెందిన కిసాన్ కాల్ సెంటర్ మేనేజర్ డి.సనత్ రాజ్

## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అల్దాస్ జానయ్యకు శుభాకాంక్షల వెల్లువ

**రాజేంద్రనగర్, అక్టోబరు19(నమస్తే ఉదయం):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి గా శనివారం బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అల్దాస్ జానయ్యను ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పి రఘురామి రెడ్డి, వర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ ఎస్ జయరాం, దశరథ్, బిక్షపతి, జహంగీర్, రమేష్, సంతోష్ గౌడ్, కృష్ణ, సంజీవరెడ్డి ఇతర ఉద్యోగస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



డాక్టర్ అల్దాస్ జానయ్య ను కలసి మొక్కను బహుకరించి అభినందనలు తెలుపుతున్న అగ్రికల్చర్ స్టాటిస్టిక్స్ లో పీహెచ్ డీ చేస్తున్న ఆర్ శ్రీనివాస్



డాక్టర్ అల్దాస్ జానయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎవిఎస్‌యుజ నాయకుడు పి. శ్యామ్ సుందర్ రెడ్డి



జెండా ఊపి క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, కలెక్టర్ సంతోష్



క్రీడల ప్రారంభోత్సవంలో పావురాలను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి



క్రీడాకారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

## క్రీడల్లో అంతర్జాతీయ స్థాయి వరకు రాణించాలి: ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19(నమస్తే ఉదయం):** గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడల్లో విద్యార్థులు, యువత రాణించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. శనివారం సి.యం. కప్ -2024 టార్చ్ ని సంగాల పార్క్ వద్ద జ్యోతి వెలిగించి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, ఎస్పీ తోట శ్రీనివాస రావు, గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తో కలిసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. టార్చ్ ర్యాలీ పెద్ద సంఖ్యలో హాజరైన యువత సంగాల పార్క్ నుండి గద్వాల్ కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె నుంచి ప్రపంచ స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సీఎం కప్ 2024 పై అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా టార్చ్ ర్యాలీ నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ నుండి ఒలింపిక్స్ వంటి పోటీలకు క్రీడాకారులు ఎంపిక కావాలంటే గ్రామస్థాయి లోనే టాలెంట్‌ను గుర్తించడం అవసరమని పేర్కొన్నారు. సీఎం కప్ కార్యక్రమం ద్వారా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో మంచి నైపుణ్యత పొందిన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో, అంత రాష్ట్రస్థాయిలో ఒలింపిక్స్ లో వెళ్లే విధంగా ప్రోత్సహిస్తామన్నారు. క్రీడల్లో రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగంతోపాటు ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఇటీవల ఒలింపిక్స్ లో పాల్గొన్న నిఖిత జరీన్, టి20 క్రికెట్ వరల్డ్ కప్ విజేత మహమ్మద్ సిరాజ్ వంటి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం డిఎస్పీ స్థాయిలో నియామకాలు ఇవ్వడం జరిగిందన్నారు. క్రీడలు ఇప్పుడు కేవలం ఆటలు మాత్రమే కాకుండా, ఒక ప్రొఫెషనల్ కెరీర్ గా మారుతాయన్నారు. మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో, శారీరక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని, క్రీడలు వ్యక్తి ఎదుగుదలలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల వలన శారీరక ఆరోగ్యంతో పాటు, మానసికంగా దృఢంగా ఉంటామన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ క్రీడలు ఒక వ్యక్తి శారీరక ఆరోగ్యం, మానసిక దృఢత్వాన్ని మెరుగుపరుస్తుందని అన్నారు. క్రీడల్లో ప్రావీణ్యం ఉన్నవారికి పోలీస్ శాఖలో ప్రవేశించడం సులభం, ఎందుకంటే శారీరక ఆరోగ్యం,మానసిక బలాన్ని కలగలిపితేనే ఈ రంగంలో సవాళ్లను అధిగమించగలమని అన్నారు. సీఎం కప్ ద్వారా గ్రామస్థాయి నుంచి ఎంపికవుతున్న యువ క్రీడాకారులు, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గెలుపొందే అవకాశాలను పొందేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందన్నారు. గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కప్-2024 ప్రధానంగా గ్రామాల్లో, మండలాల్లో, జిల్లాలో క్రీడలో ప్రతిభావంతులను గుర్తించి, ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహించబడుతున్నాయని అన్నారు. మండల, గ్రామ, జిల్లా స్థాయిల్లో ప్రతి క్రీడాకారుడికి తగిన అవకాశాలు పొందేలా చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రస్థాయిలో జరగబోయే పోటీలలో గద్వాల చెందిన క్రీడలు క్రీడాకారులు సెలెక్ట్, అలాగే రాష్ట్రం నుండి ఒలంపిక్ లో జరగబోయే క్రీడల్లో కూడా గద్వాల ప్రాంతానికి చెందిన క్రీడాకారులు ఎంపిక కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, బెటాలియన్ డి.ఎస్.పి రఘునాథ్ చౌహాన్, జిల్లా క్రీడా అధికారి బి.యస్ ఆనంద్ ,అధికారులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆగని రేషన్ బియ్యం దందా

### యథేచ్ఛగా కర్ణాటకకు తరలింపు

### - కేసులతోనే సరి పెడుతుండడంతో మళ్లీ అదే దందా

### పీడీ యాక్టుకు అవకాశం ఉన్నా దృష్టి సారించని అధికారులు

**గద్వాల ప్రతినిధి, అక్టోబర్ 19(నమస్తే ఉదయం):** జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా మూడు పువ్వులు..ఆరు కాయలుగా కొనసాగుతోంది. జిల్లాలో దాడులు జరుగుతున్నా రేషన్ బియ్యం అక్రమ దందా ఆగడం లేదు. పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేస్తున్నా అక్రమార్కుల్లో మార్పు రావడం లేదు. స్థానిక అధికారుల అండదండలు, రాజకీయ నాయకుల సహాయ సహకారాలతోనే బియ్యం దందా యథేచ్ఛగా కొనసాగుతున్నదనే అనుమానాలు కలుగుతున్నాయి. పక్కనే కర్ణాటక రాష్ట్రం ఉండడంతో ఇక్కడ తక్కువ ధరకు కొని అక్కడ అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అధికారుల, రాజకీయ అండదండలతో రేషన్ బియ్యం అక్రమ రవాణకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. రేషన్‌బియ్యం సేకరణకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక ముఠాలు పని చేస్తున్నాయి. చైన్‌సిస్టంలా పని చేస్తూ ఒకరినుంచి ఒకరు ప్రజల నుంచి బియ్యం సేకరిస్తు న్నారు. వాటిని పెద్దమొత్తంలో సేకరించి కర్ణాటకలోని రాయచూరు జిల్లాకు తరలిస్తూ సొమ్ము చేసు కుంటున్నారు. రేషన్ కార్డుల లబ్దిదారుల నుంచి కిల్లోకు రూ.10 సేకరించిన బియ్యానికి కిలోకు రూ.24 నుంచి రూ.26 వరకు రైస్సు మిల్లులకు విక్రయిస్తున్నారు. కిల్లోకు రూ.10నుంచి రూ.14 వరకు కమీషన్ మిగులు తుండటంతో చాలా మంది దీనిని వృత్తిగా మలుచుకుంటున్నారు. నిత్యం రవాణా జరుగుతూనే ఉన్నా ఎప్పుడో ఒక్కసారి పట్టుబడటం గమనార్హం



#### కర్ణాటకకు తరలింపు

కొంతమంది వ్యాపారులు ప్రత్యేకంగా రేషన్ బియ్యం కొని వాటిని విక్రయించడమే వృత్తిగా పెట్టున్నారు. కొన్ని ప్రాం తాల్లో లబ్ధిదారుల నుంచి రేషన్ షాపు వద్దనే కొనడం, మరి కొన్ని ప్రాంతాల్లో లబ్ధిదారులకు ఇవ్వకుండానే నేరుగా రేష న్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలు వ స్తున్నాయి. కిలో బియ్యాన్ని రూ.10కు కొనుగోలు చేసి మ కర్ణాటక రాష్ట్రంలోని పలు జిల్లాలో గల రైస్సు మిల్లులో రూ.26కు వరకు విక్రయిస్తున్నారు. బల్గెర , నందిన్నె చెక్ పోస్టుల వద్ద పోలీసుల నిఘా ఉండటంతో సేకరించిన బియ్యాన్ని అక్రమార్కులు గద్వాల, ధరూర్, మల్దకల్, అయిజ,గట్టు తదితర ప్రాంతాల నుంచి ఇందువాసి, చింతలకుంట, కుచినెర్ల, వెంకటాపురం, పాగుంటా, ఇర్కిచేడు మీదుగా బొలేరోలు, ఆటోలు, చిన్న వ్యాన్‌లలో కర్ణాటకకు సరిహద్దు ప్రాంతాలకు తరలిస్తున్నారు.

#### దాడులు నిర్వహిస్తున్నా....

అధికారులు పక్కా సమాచారంతో దాడులు నిర్వహిస్తూ కేసులు పెడుతున్నా ఎలాంటి భయం లేకుండా అక్రమార్కులు దందాను కొనసాగిస్తు న్నారు. ఇటీవల గద్వాల్ రూరల్ పోలీసులు బొలేరో వాహనాలలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ధరూర్ మండల కేంద్రంలో ఓ గుడిలో నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. పక్కా సమాచారంలో పోలీస్ అధికారులు దాడులు నిర్వహిస్తే తప్పా సివిల్ సప్లయ్ అధికారులు అక్రమ బియ్యం రవాణాను అడ్డుకున్న దాఖలాలు ఎక్కడ లేవు. దీంతో స్థానిక అధికారుల సహకారాలు అక్రమార్కులకు అందుతున్నాయన్నా ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉన్నతాధికారులు నిఘా పెట్టి, అక్రమారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

#### బి.శ్రీనివాసులు ,ఎస్సై, కేటిదొడ్డి

సరిహద్దు చెక్ పోస్టులలో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తాం. ప్రభుత్వం పేదలకు సరఫరా చేస్తున్న రేషన్‌బియ్యం కర్ణాటకకు తరలించే వ్యక్తులపై చర్యలు తప్పవు. బియ్యం నిల్వలు ఉన్నట్లయినా, తరలించినా తమకు సమాచారం అందిస్తే పట్టుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



## ప్రభుత్వం రైతులను మోసం చేస్తోంది

### - మాజీ జెడ్పిటిసి పొగాకు విశ్వేశ్వర్

### వ్యవసాయ మంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ ఆందోళన చేసిన బిఆర్ఎస్ నాయకులు

**కొత్తకోట, అక్టోబర్ 19(నమస్తే ఉదయం):** ఈ ఖరీఫ్ సీజన్‌కు రైతు భరోసా లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ కొత్తకోట మండల బి ఆర్ ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. శనివారం కొత్తకోట మండల కేంద్రంలోని రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు దేవరకద్ర మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు రైతుల పక్షాన నిలబడి కొత్తకోట తెలంగాణ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కొత్తకోట మండలం మాజీ జెడ్పిటిసి పొగాకు విశ్వేశ్వర్ మాట్లాడుతూ... ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఈ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని ఆరోపించారు. రైతు భరోసా , రుణమాఫీ పూర్తి చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాడుతుం దన్నారు. ప్రజలకు మాయ మాటలు చెప్పి అందరం ఎక్కిన సీఎం రేవంత్ రెడ్డి ని గద్దె దించే వరకు తెలంగాణ రైతన్నల పోరాటం ఆగదనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మండలం మాజీ ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు పట్టణ అధ్యక్షులు,సీనియర్ నాయకులు, ఉద్యమకారులు,సీనియర్ యువ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున రైతన్నలు పాల్గొన్నారు.





కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ దేవేందర్ రావు

## కులవృత్తులకు ప్రభుత్వం తోడ్పాటు: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### కాటమయ్య పథకం కిట్లను పంపిణీ చేసిన బీసీ వెల్ఫేర్ అధికారి మాధవరెడ్డి

**రాజేంద్రనగర్, అక్టోబర్ 19(నమస్తే ఉదయం):** కులవృత్తులకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ దేవేందర్రావు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ మాధవరెడ్డి, గౌడ సంఘం నేత టి ప్రేమ్ దాస్ గౌడ్,హరిచరణ్ గౌడ్ లతో కలిసి గౌడల కు ప్రభుత్వం అందజేస్తున్న కాటమయ్య పథకం కిట్లను 22 మంది లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... కల్లుగీత కార్మికులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నూతన టెక్నాలజీ ని ఉపయోగించి కులవృత్తిని కొనసాగించాలన్నారు. ప్రభుత్వ పథకాలను కులవృత్తులు నిర్వహించే వారు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదల వైద్యానికి వరం

### - ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, అక్టోబర్ 19(నమస్తే ఉదయం):** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదల వైద్యానికి అందజేస్తున్న ఆర్థిక సహాయం వరం లాంటిదని ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఉప్పల్ నియోజక వర్గం పరిధిలోని డాక్టర్ ఏఎస్ రావు నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జమ్మి గడ్డకు చెందిన లబ్ధిదారులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ నీ అందరూ సద్వినియోగ పరుచుకోవాలన్నారు.



వైద్యం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

చెక్కులను తొందరగా వచ్చేలా ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, ఎస్ ఏ రహీం తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మంపై దాడి చేస్తే తగిన బుద్ధి చెబుతాం

### - మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్



**రాజేంద్రనగర్, అక్టోబర్ 19(నమస్తే ఉదయం):** హిందూ దేవాలయాలపై దాడులను సహించేది లేదని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ కి చెందిన మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... హిందూ ధర్మంపై దాడి చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. హిందూ దేవాలయాలపై దాడికి పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేవాలయపులపై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. హిందూ దేవాలయ పై జరుగుతున్న దాడులపై తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించాలని, మరొకమారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## క్రీడలు యువతలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తాయి: శ్రీనివాస్ యాదవ్

### పాలమాకులలో వినయ్ కిషోర్ యాదవ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన శ్రీనివాస్ యాదవ్.

**శంషాబాద్, అక్టోబర్ 19( నమస్తే ఉదయం):** పాలమాకుల సీనియర్ నాయకుడు గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్ కుమారుడు దివంగత గుర్రంపల్లి వినయ్ కిషోర్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను శనివారం ప్రారంభించారు. వినయ్ కిషోర్ జ్ఞాపకార్థం జి ఎల్ ఎస్ పౌండేషన్ నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటును శనివారం గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్ లాంఛనంగా ప్రారంభించారు. క్రీడల పట్ల యువకులకు ఉన్న ఆసక్తిని మరింత పెంపొందించి వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని బయట ప్రపంచానికి చాటి చెప్పడమే తమ ఉద్దేశం అని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. దాదాపు వారం రోజుల పాటు జరిగే ఈ టోర్నమెంటును ప్రారంభించి క్రీడాకారులకు తగిన ప్రోత్సాహాన్ని అందించనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులకు ఈ టోర్నమెంట్ ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రావణ్ కుమార్ గౌడ్. ఎంపీటీసీ సభ్యులు గుడాల ఇందిరా కృష్ణ గౌడ్. సరిత రవీందర్ నాయక్. కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కోటేశ్వర్ గౌడ్. జిల్లా లంబాడా హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఊమ్లా నాయక్. శ్రీనివాస్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



క్రీడల పోటీలను ప్రారంభిస్తున్న శ్రీనివాస్ యాదవ్

### మెదక్ ఎంపీ రఘునందన్ రావుని కలిసిన

# సిద్దిపేట విద్యుత్ డి.ఈ. రామచంద్రయ్య

**సిద్ధిపేట, అక్టోబర్ 19(నమస్తే ఉదయం):** సిద్ధిపేట విద్యుత్ డివిజన్ డివిజనల్ ఇంజనీర్గా పదవి బాధ్యతలు స్వీకరించిన కే రామచంద్రయ్య మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావును శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు నూతన డి ఈ రాంచందర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు బాధ్యతా యుతంగా పని చేయాలని ఎంపీ రఘునందన్ రావు సూచించారు.

**సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన డిఈ రామచంద్రయ్య...**

సిద్ధిపేట విద్యుత్ డివిజన్ డి ఈ గా పదవి బాధ్యతలు స్వీకరించిన కావాలి రామచంద్రయ్య శనివారం సిద్ధిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



మెదక్ ఎంపీ ఎం రఘునందన్ రావు పుష్పగుచ్ఛనంద చేస్తున్న సిద్దిపేట విద్యుత్ డిఈ కే.రామచంద్రయ్య



మాజీమంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే టి హరీష్ రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న విద్యుత్ డి ఈ రామచంద్రయ్య

# వైవిద్దీకరణలో భాగంగా ఉద్యాన పంటలను ప్రోత్సహించండి

### - వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, అక్టోబర్ 19(నమస్తే ఉదయం):** రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించడంతోపాటు, వైవిద్దీకరణలో భాగంగా ఉద్యాన పంటలను భారీగా ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. శనివారం శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా పదవి బాధ్యతలు తీసుకున్న డాక్టర్ దండ రాజిరెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఒకే సాగు భూమిలో బహుళ పంటల సాగుతో రైతుల ఆదాయాలు పెంచే ఉత్తమమైన మార్గమని, దీనికి విశ్వవిద్యాలయం వెన్నుదన్నుగా ఉండి రైతుల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్య పంటలను మల్టీస్టోరిడ్ పద్ధతిలో సాగు చేసుకునేలా రైతులకు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ప్రత్యేకించి వరికి ప్రత్యామ్నాయంగా పామాయిల్, ఇతర తోట పంటలను ప్రోత్సహించాలని చెప్పారు. పెట్టిన పెట్టుబడి తక్కువ కాలంలోనే రైతుకు తిరిగి రావాలంటే ఉద్యాన పంటలు మార్గమని మంత్రి అన్నారు.



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి రాజిరెడ్డి



ఉపకులపతి డాక్టర్ రాజిరెడ్డిని సన్మానిస్తున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

# విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలి

**జాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం**

**ధరూర్, అక్టోబర్19(నమస్తే ఉదయం):** విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా తల్లిందండ్రులు కృషి చేయలని హెచ్ఎం రేవతి అన్నారు. ధరూర్ మండలంలోని జాంపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో విద్యార్థుల హాజరు, బేసిక్స్(చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలు), విద్యార్థుల ప్రగతి గురించి చర్చించారు. విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడేలా ప్రోత్సహించాలని, మధ్యాహ్న భోజనం నాణ్యతతో, శుభ్రంగా ఉండాలని తల్లిదండ్రులు సూచించారు. సమావేశంలో హెచ్ఎం రేవతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ఇస్తున్న ఉపాధ్యాయులు
విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు



### హిందూ దేవాలయాలపై

# దాడులను సహించం

**హిందూ ధర్మంపై దాడి చేస్తే తగిన బుద్ధి చెబుతాం...**

**శంషాబాద్, అక్టోబర్ 19(నమస్తే ఉదయం):** హిందూ దేవాలయాలపై దాడికి పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బజరంగ్దళ్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం శంషాబాద్ లో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. శంషాబాద్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఆందోళన కార్యక్రమంలో హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగ బజరంగ్దళ్ . విశ్వహిందూ పరిషత్ లతో పాటు వివిధ పార్టీల రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు బజరంగ్దళ్ రాష్ట్రవ్యాప్త ఆందోళనకు శంషాబాద్ బజరంగ్ దళ్ శాఖ ఆధ్వర్యంలో శంషాబాద్ అంబేద్కర్




విగ్రహం వద్ద శాంతియుత ఆందోళనకు దిగారు. విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ నాయకులతో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు ప్రసంగించారు. దేవాలయపులపై జరుగుతున్న దాడులను వారు తీవ్రంగా ఖండించారు. హిందూ దేవాలయపై జరుగుతున్న దాడులపై తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించాలని, మరొకమారు ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

### జోగులాంబ గద్వాల జిల్లా డిజిఓ అధ్యక్షులుగా

## మహమ్మద్ రహీముద్దీన్, కార్యదర్శిగా పి.శశిధర్ రెడ్డి

**గద్వాల ప్రతినిధి, అక్టోబర్ 19(నమస్తే ఉదయం):** జోగుళాంబ గద్వాల జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకున్నారు. శనివారం గద్వాల పట్టణ కేంద్రంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్లో ఎన్నికలు నిర్వహించారు. ఎలక్షన్ ఆఫీసర్ గా పరమేశ్వర్ రెడ్డి, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్గా రామారావు వ్యవహరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, సెక్రెటరీ ఏనుగుల సత్యనారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్యామ్ ట్రెజరర్ ఉపేందర్ రెడ్డి, మధుసూదన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రామకృష్ణ గౌడ్, మహిళా కార్యదర్శులు శిరీష, శ్వేతా ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. టీజీఓ గద్వాల జిల్లా అధ్యక్షులుగా మహమ్మద్ రహీముద్దీన్, కార్యదర్శిగా పి.శశిధర్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్గా వెంకట రాజారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ భీమ్లా, బి .సతీష్ కుమార్, మహిళా ప్రెసిడెంట్ గా జి.




రాజేశ్వరి, జాయింట్ సెక్రటరీగా రామాంజనేయులు గౌడ్, మహమ్మద్.. మహిళా సెక్రటరీగా డాక్టర్ యామిని సాయి, కోశాధికారిగా ఎం.వెంకటరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా డాక్టర్ కరుణాకర్, ఆఫీస్ సెక్రటరీగా ఎన్ రాములు, సాంస్కృతిక కార్యదర్శిగా బి. పవన్ కుమార్, క్రీడా కార్యదర్శిగా గోపాల్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారికి రాష్ట్ర కమిటీ సభ్యులు హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

### కే జి బి వి సిబ్బంది నిర్లక్ష్యం వల్లే

# నా కూతురు స్వాతి మరణించింది.

**మరణించిన స్వాతి తల్లిదండ్రుల ఆవేదన.**

**శంషాబాద్,అక్టోబర్ 19(నమస్తే ఉదయం):** శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలోని కేజీబీవీ కళాశాల విద్యార్థి స్వాతి(17) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా ఆ విద్యార్థి మృతికి కేజీబీవీ సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని ఆమె తండ్రి కొంగర రమేష్ జిల్లా కలెక్టర్ కు చేసిన ఫిర్యాదుల పేర్కొన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిసి ఆయన ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు . ఫిర్యాదులు రమేష్ పేర్కొన్న వివరాల ప్రకారం ఆయన చిన్న కూతురు పాలమాకులలోని కేబిజీవి కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్నది . విద్యా సంస్థకు దసరా సెలవులు ఉండడంతో నవంబర్ 30వ తేదీన కాలేజీ నుండి ఫోన్ వచ్చినట్లు ఆయన తెలిపారు. దీనితో మరుసటి రోజు ఒకటవ తేదీన ఇంటికి తీసుకువచ్చినట్లు రమేష్ తెలిపారు. ఇంటికి వెళ్లిన వెంటనే



స్వాతి తీవ్రస్వస్థతకు గురైందని తెలిపారు. దీనితో వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించగా టైఫాయిడ్ జ్వరం వచ్చిందని మూడు రోజులపాటు చికిత్స నిర్వహించినట్లు తెలిపారు. ఆ తర్వాత అక్కడి నుండి శంషాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి మార్చి అక్కడ కూడా వైద్యం అందించినట్లు తెలిపారు. అక్కడి వైద్యుల సూచన మేరకు గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అక్కడ ఐసీయూలో ఉంచి చికిత్స నిర్వహించిన డాక్టర్లు స్వాతి బ్రెయిన్ డెడ్ అయినట్లు ప్రకటించారని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 11వ తేదీన స్వాతి మరణించిందని కేవలం హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే ఆమె అనారోగ్యానికి గురైందని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకులు మూలమల్ల భీమిరెడ్డి



**కొత్తకోట, అక్టోబర్ 19(నమస్తే ఉదయం):** మహబూబ్ నగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి, తెలంగాణ క్రీడ వ్యవహారాల ప్రత్యేక సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి కి కొత్తకోట మండలం సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ మూలమల్ల భీంరెడ్డి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం హైదరాబాద్ నగరంలోని ఏపీ జితేందర్ రెడ్డి స్వగృహానికి వెళ్లి జమ్మి అందజేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర

**చార్మినార్, అక్టోబర్ 19(నమస్తే ఉదయం):** చార్మినార్ వద్ద రాజీ గాంధీ సద్భావన యాత్ర జరిగింది. రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర స్మారక సమితి ఆధ్వర్యంలో



మాజీ మంత్రి గీతారెడ్డికి రాజీవ్ సద్భావన అవార్డును అందజేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

చార్మినార్ వద్ద జరిగిన కార్ర్యమంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి.టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ గౌడ్ కలిసి మాజీ మంత్రిడాక్టర్.గీతారెడ్డికీ సద్భావన అవార్డును ప్రధానం చేశారు. కార్య క్రమంలో సమితి ప్రతినిధులు ఆనంద్.రఘు.రాజేష్ కుమార్.కన్నయ్య లాల్.ముజాహిద్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

### విప్లవాత్మకమైన సంస్కరణలతో

# రాష్ట్ర ఉన్నత విద్య

**- ఉన్నత విద్యా వ్యవస్థ మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి**

**హైదరాబాద్, అక్టోబర్ 19(నమస్తే ఉదయం):** తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన బాలకిస్టా రెడ్డినీ హైదరాబాద్ ఆర్టీసీ డిపో–



తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్టారెడ్డికి పండ్లు అందజేస్తున్న ఆర్టీసీ హైదరాబాద్ డిపో–1 డిఎం కృష్ణారెడ్డి

1 డిపో మేనేజర్ బి కృష్ణారెడ్డి శనివారం ఆయన మాసబ్ ట్యాంక్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పండ్లను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బాల కిష్టా రెడ్డి మాట్లాడుతూ... వినూతనమైన విప్లవాత్మకమైన సంస్కరణలతో రాష్ట్ర ఉన్నత విద్యారంగాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. విద్యారంగాన్ని సమన్నత స్థానాన్ని కి చేర్చాల్సిన అవసరం ఉందన్నారు.

### పొలంలో దున్నుతున్నారని...

# నిలదీసినందుకు దాడి

**కేటిదొడ్డి , అక్టోబర్ 19(నమస్తే ఉదయం):** అక్రమంగా పొలంలో ప్రవేశించి.. ట్రాక్టర్ తో దున్నుతున్నారని నిలదీసిన ఓ రైతు కుటుంబంపై మరో రైతు కుటుంబం దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన శనివారం ఉదయం కేటిదొడ్డి మండలంలో చింతలకుంట గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, కేటిదొడ్డి ఎస్ఐ బి.శ్రీనివాసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... చింతలకుంట గ్రామానికి చెందిన కురువ నజేంద్ర, అదే గ్రామానికి చెందిన కురువ విజయ్ లకు గత కొన్నేళ్లుగా పొలం పంచాయతీ నడుస్తోంది. కురువ నజేంద్రానికి చెందిన 2 ఎకరాల భూమిలో కురువ విజయ్, కురువమవులన్న, శారదమ్మ, వీరన్నలు ట్రాక్టర్ తో దున్నుతుండగా నజేంద్ర కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. దీంతో వారు నజేంద్ర కుటుంబ సభ్యులపై కట్టెలతో దాడి చేశారు.

ఈ దాడిలో నజేంద్ర, అతని భార్య మహేశ్వరి, ఆంజనేయులు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులు నజేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.శ్రీనివాసులు తెలిపారు.



దాడిలో గాయాలపాలైన మహిళ రైతు

## ఎమ్మెల్సీ కోదండరాంకు తన కూతురు పెళ్లి ఆహ్వాన పత్రికను అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, అక్టోబర్ 19(నమస్తే ఉదయం):** తెలంగాణ జనసమితి పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ శ్రీ కోదండరాం కి తన కూతురి వివాహ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందజేశారు. శనివారం ఎమ్మెల్సీ కోదండరాం స్వగృహానికి వెళ్లి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తన కూతురు పెళ్లికి రావ్వాలని ఆహ్వానించారు.



Printed and Published MEKALA DAMODAR REDDY on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699. Cell: 9492148733